# కేసముద్రంలో మాదిగ సంక్షేమ సంఘం ఏర్పాటు..

- కమిటీ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..!
- మాదిగల ఐక్యత కోసం మాదిగ సంక్షేమ సంఘం ఏర్పాటు అంబేద్కర్ ఆశయాలకు నాంది...
- మండల పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్....
- రూ.2 కోట్లతో కేసముద్రం లో అంబేద్కర్ భవన నిర్మాణం...
- వేం నరేందర్ రెడ్డి,మురళి నాయక్, బలరాం నాయక్, గంట సంజీవరెడ్డిలకు కృతజ్ఞతలు...
- అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా.. మాదిగల కష్టసుఖాల్లో మేమున్నామంటున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మయ్యగౌడ్....
- నిమ్నజాతుల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ...పీసీసీ సభ్యులు దస్రు నాయక్....
- సంఘం మనోభావాలను గుర్తించి,గౌరవించిన మండల కాంగ్రెస్ పార్టీ కి,సమ్మిగౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు....
- అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య....







**కేసముద్రం అక్టోబర్ 5(ప్రభాత గమనం):** ఒక సంఘం ఏర్పాటు చేయడం అంటే కేవలం కొంతమంది కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయడం కాదు.. ఒక సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ఒక వేదికను నిర్మించడం.తమ కష్టాలను తామే చర్చించుకునే అవకాశం కల్పించడం.తమ హక్కులు,ఆకాంక్షలు,ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఒకే మాటపై నిలబడేలా ఐక్యతను పెంచడం.ఇదే ఆలోచన తో కేసముద్రం మండలం లోని మాదిగ కులస్థులు మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, తెలంగాణ రాష్ట్రం లోనే ఏ మండలం లో ఇప్పటివరకు లేని ఒక నూతన ఆలోచనా విధానాన్ని, గత కొన్ని నెలలుగా ఊరురా,వాడ, వాడనా తిరిగి తమ జాతి బిడ్డలను ఒక్కతాటి మీదకు తీసుకువచ్చి కేసముద్రం మండల కేంద్రంలో "మాదిగ సంక్షేమ సంఘం "ఏర్పాటు చేయడం జరిగింది.. జాతి హితం కోసం ఏర్పాటు చేసిన " మాదిగ సంక్షేమ సంఘం" కోసం పనిచేస్తున్న సంఘం నాయకులకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఘనంగా సన్మానం చేశారు.మాదిగల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేసి ముందుకు తీసుకెళు న్న నాయకుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం ద్వారా సమ్మయ్యగౌడ్ తనకున్న సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారని సంఘం నాయకులు పేర్కొన్నారు. సన్మానం అనేది ఒక కార్యక్రమంగా ముగిసిపోయేది కాదని.. సేవ చేస్తున్న వారిని గుర్తించి మరింత ఉత్సాహంతో ముందుకు నడిపించే ప్రోత్సాహమని వారు అన్నారు.

**- కేవలం సంఘం కాదు.. భవిష్యత్ తరాలకు ఒక వేదిక- పీసీసీ సభ్యులు దస్రు నాయక్....**

పీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దస్రు నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మాదిగ సంక్షేమ సంఘం స్థాపనను,కార్యావర్గాన్ని, సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చెయ్యాలనే మంచి ఆలోచన చేసినటువంటి అధ్యక్షులు సమ్మిగౌడ్ ని అభినందిస్తూ...సంఘం కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలిచేలా కేసముద్రం మండల ప్రాంతం లో కాంగ్రెస్ పార్టీ,స్థానిక శాసనసభ్యులు డా.మురళీనాయక్, యంపీ బలరాం నాయక్ చొరవతో, వేం నరేందర్ రెడ్డి గారి బలమైన సంకల్పం తో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్ మీకు ఒక మనిహారం అని, మాదిగల సమావేశాలు,సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ కమిటీ హాల్ ఉపయోగపడనుందని అన్నారు..ఒక భవనం నిర్మించడం కంటే.. ఒక సమాజానికి భవిష్యత్తును నిర్మించేందుకు వేదికను కల్పించడం గొప్ప విషయమని దస్రు నాయక్ పేర్కొన్నారు. ఈ అంబేద్కర్ భవన్ రాబోయే తరాలకు కూడా ఉపయోగపడేలా, మాదిగల సామాజిక పురోగతికి కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు..

**- అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యతే బలం- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్....**

ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపించిన రాజ్యాంగ మార్గం ప్రతి ఒక్కరికీ సమానత్వం, ఆత్మగౌరవం, హక్కులు, అవకాశాల కోసం పోరాడే స్ఫూర్తిని ఇచ్చిందన్నారు.

మాదిగ సమాజం విద్య, ఉద్యోగం, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం వైపు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే యువత చదువులో ముందుండాలని,ఆర్థికంగా బలపడే దిశగా అడుగులు వేస్తూ వ్యాపారరంగం వైపు అడుగులు వేయాలని ఆ దిశగా వెళ్లే బిడ్డలకు పెద్దలు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు.మహబూబాబాద్ జిల్లాలోనే మొట్టమొదటిసారి గా గొప్ప ఆలోచనా విధానం తో, భవిష్యత్ తరాలకు బాటలు వేసే దిశగా అన్ని మండలాల మాదిగ బిడ్డలకు ఆలోచన కలిగించేలా "కేసముద్రం మాదిగ సంక్షేమ సంఘం"ఏర్పాటు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అడుగులు బలపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేసారు.గత కొన్ని నెలలుగా గ్రామ, గ్రామాన తిరిగి తమ కులాన్ని చైతన్యం చేసి సంఘాన్ని ఏర్పాటు చేసిన అధ్యక్షులు ఉప్పలయ్య గారిని,సంఘం కమిటీని సహకరించిన ప్రతీ మెంబెర్ ని అభినందించారు.కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండలం లో మాదిగ బిడ్డల భవిష్యత్ ని, వారి ఆత్మ గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.2 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణమే మాదిగ జాతి పట్ల,వారి భవిష్యత్ పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఉన్న చిత్తశుద్ధి,ప్రేమ అర్థం అవుతుంది అన్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు గౌరవ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి లకు మాదిగ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో మాదిగల కోసం నిర్మితమవుతున్న ఈ వేదిక భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ ఆశాబాహం వ్యక్తం చేశారు.మాదిగ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులను సన్మానించడం తనకు ఎంతో గౌరవంగా ఉందని,వీరిని గౌరవించడం అంటే అంబేద్కర్ ఆశయాలను గౌరవించినట్టేనని,సంఘం చేపట్టే మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం తన చివరి శ్వాస వరకు ఉంటుందని సమ్మయ్యగౌడ్ తెలిపారు.

**- మమ్మల్ని గుర్తించి గౌరవించిన సమ్మయ్యగౌడ్కు ప్రత్యేక కృతజ్ఞతలు - అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య...**

మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలేపాక ఉప్పలయ్య మాట్లాడుతూ.. తమ సంఘాన్ని ఏర్పాటు చేసి మాదిగల సంక్షేమం కోసం పనిచేస్తున్న నాయకులను గుర్తించి సన్మానించిన సమ్మయ్యగౌడ్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."మా సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించడం మాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు.. మాదిగల కోసం ఇంకా ఎక్కువ పనిచేయాలనే బాధ్యతను పెంచింది" అని ఉప్పలయ్య అన్నారు.మాదిగల మధ్యకు వచ్చి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, తమతో ఒక కుటుంబ సభ్యుడిలా మమేకమవుతున్న సమ్మయ్యగౌడ్ తీరు తమకు ఎంతో ధైర్యాన్నిస్తోందన్నారు. మాదిగల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమం చేపట్టినా ఆయన సహకారం ఉంటుందనే నమ్మకం తమకు ఉందన్నారు.మాదిగ సంక్షేమ సంఘం ఇకపై కేవలం ఒక సంస్థగా కాకుండా మాదిగల సమస్యలకు స్పందించే వేదికగా, యువతకు మార్గనిర్దేశం చేసే కేంద్రంగా, సామాజిక చైతన్యానికి చిరునామాగా ముందుకు సాగుతుందని, మావాళ్ళను సమాజం లో నిలబెడెలా ఆర్థిక, సామజిక చైతన్యం తీకురావడమే మా ప్రధాన ఎజెండా గా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంద సాయిబాబా, ప్రధాన కార్యదర్శి బుర్ర గుండ్ల యాదగిరి, కోశాధికారి పందుల సారయ్య, ముఖ్య సలహాదారులు పోలేపాక నాగరాజు, జల్లే మాకాప్రమం, మేడి శ్రీనివాస్, వల్ల దాస్ దేవాదానం, మేరకు ఉపేందర్, దండు యాకయ్య,వల్లందాసు రవి,దామరకొండ ప్రవీణ్,సర్పంచ్ లు వీరాస్వామి, శ్రీనివాస్ నాయక్, రామచంద్రు, మాజీ సర్పంచ్ లు నాగెల్లి శ్రీను, రవీందర్,మాజీ ఎంపీటీసీ లు మేడి ఉపేందర్, రేసు శ్రీనివాస్ గౌడ్,కథ ప్రభాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య, మిట్టగడుపుల యాకుబ్, గంధసిరి సారయ్య, కాలేరు వెంకన్న,వల్లాల రాజేందర్,మిట్టగడుపుల యాకన్న,ఏలీయా,చెడుపల్లి ఎలందర్,దండు శ్రీనివాస్, కంటిపూడి అరుణ్ కుమార్, రవి, కరుణాకర్, కుమార్, రాజు, రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు...

ప్రభాత గమనం
PRABHATA GAMANAM
తెలుగు దినపత్రిక
తెలంగాణ న్యూస్
16- 9 - 2026


# మూఢనమ్మకాలపై పోరాటం....
# - శాస్త్రీయ దృక్పథమే లక్ష్యం....

### - జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతంగౌడ్...

**కేసముద్రం అక్టోబర్ 5(ప్రభాత గమనం):**జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా 6వ మహాసభల్లో 2026-28 కాలానికి నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆగుర్తి సురేష్, చెకిముఖి కన్వీనర్‌గా గాదె నవీన్, కోశాధికారిగా ఉప్పల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కేసముద్రంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ..సమాజంలో పెరుగుతున్న మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలను రూపుమాపి ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని, ఆధారాలతో ఆలోచించే విధానాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మూఢనమ్మకాల పేరుతో ప్రజలను మోసం చేసే విధానాలను శాస్త్రీయ ఆధారాలతో ఎండగడతామన్నారు.విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలు, ప్రయోగాలను నిర్వహిస్తామన్నారు. చెకిముఖి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశీలనా శక్తిని పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు.ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. నకిలీ వైద్యం, అశాస్త్రీయ చికిత్సా విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, అవాస్తవ ప్రచారాలను శాస్త్రీయ ఆధారాలతో ప్రజలకు వివరిస్తామన్నారు.శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక కర్తవ్యాల్లో ఒకటని గుర్తుచేశారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, మేధావులను జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని తెలిపారు. కొత్త కమిటీ సభ్యుల సహకారంతో జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని విస్తృతంగా తీసుకెళ్తామని చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు.




# మహిళా సంఘం నిధుల గోల్‌మాల్...

### - విచారణ జరపాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు!
### - అయ్యప్ప మహిళా సంఘంలో ఆర్థిక అవకతవకలు..
### - లీడర్, సీఏ తీరుపై సభ్యురాలి ఆగ్రహం...
### - రుణం కోసం ఫోర్జరీ, ఏఐ టెక్నిక్ దుర్వినియోగం..
### - కాట్రపల్లి గ్రామంలో కలకలం...

**కేసముద్రం అక్టోబర్ 5(ప్రభాత గమనం):**

మండలంలోని కాట్రపల్లి శివాలయం గ్రామైక్య సంఘంలోని అయ్యప్ప మహిళా స్వయం సహాయక సంఘంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నారంటూ గ్రూప్ లీడర్, సీఏ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యురాలు పరికిపండ్ల భాగ్యలత కోరారు. ఈ మేరకు కేసముద్రం మండల ప్రజావాణి లో ఏపీఎంకు ఫిర్యాదు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా రజిని గ్రూప్ లీడర్‌గా కొనసాగుతున్నారని, సెకండ్ లీడర్, సభ్యులకు తెలియకుండా గ్రూపు నిధులను సీఏ ఖాతాలోకి బదిలీ చేయించారని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా ఫోర్జరీ సంతకాలతో నగదు డ్రా చేయడంతోపాటు, జమ చేసిన మొత్తాల్లోనూ తేడాలు ఉన్నాయని పేర్కొన్నారు.బ్యాంకు లింకేజీ పూర్తయి ఎనిమిది నెలలు గడిచినా కొత్త రుణం రాకుండా జాప్యం చేస్తున్నారని భాగ్యలత ఆరోపించారు. రుణం కోసం ఒక సభ్యురాలి ఫోటోను ఏఐ ద్వారా మార్చి అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. గ్రూపు లెక్కలను పరిశీలించగా నగదు తేడాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. రజిని గ్రూప్ లీడర్‌తో పాటు వీవో అధ్యక్షురాలిగా కొనసాగుతూ, తానే లీడర్‌గా ఉంటేనే రుణం ఇప్పిస్తానని చెబుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి రజినిని గ్రూప్, వీవో బాధ్యతల నుంచి తొలగించాలని, ఆమెకు సహకరిస్తున్న సీఏ గుడ్ల స్వాతిపై చర్యలు తీసుకోవాలని భాగ్యలత కోరారు.




# ఎమ్మెల్సీ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి...

### - బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్...

**కేసముద్రం, అక్టోబర్ 5(ప్రభాత గమనం):**

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల నేపథ్యంలో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు..రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు ద్వారానే చట్టసభలకు సమర్థులైన అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల మౌలిక వసతులు, సమస్యల పరిష్కారం కోసం సరైన చట్టాలు చేసే నాయకులను ఎన్నుకోవడంలో పట్టభద్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు అందరూ బాధ్యతగా స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరి చేత ఓటు నమోదు చేయించేలా ప్రోత్సహించాలని వీరునాయక్ కోరారు.



# భజరంగ్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం...

### - రూ.34 లక్షల వ్యయంతో 430 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం...

**సిటీ బ్యూరో అక్టోబర్ 5, ప్రభాత గమనం**

జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని భజరంగ్ కాలనీలో రూ.34 లక్షల అంచనా వ్యయంతో 430 మీటర్ల మేర చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ మేయర్, డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ శ్రీకారం చుట్టారు. కాలనీలో రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు శ్వేతా ముకేశ్, శోభారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగారెడ్డి, మనోదర్‌రెడ్డి, భజరంగ్ కాలనీ అధ్యక్షులు ఇంద్రాసేనరావు, రాజేష్,గడ్డం శ్రీనివాస్, ఉపేందర్,అంగడి బాలరాజ్, నరేష్,అంగడి కృష్ణ, సుబ్బారావుతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

